అనగనగా ఓ అబ్బాయి. స్వాతంత్ర్యానికి ఏడాది ముందే పుట్టాడు. తనది ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబం. టీచరుగా పనిచేసే తండ్రి, ఎనిమిది మంది పిల్లలున్న ఆ ఇంటి భారాన్ని గుంభనంగా భరించేవారు. త్యాగం, కష్టం, శ్రమ లాంటి విలువలతో పెరిగాడు. పదో తరగతి వరకు మాతృభాష మాధ్యమంలోనే చదివాడు. తనను సివిల్ సర్వెంట్‌గా చూడాలన్నది తండ్రి కల.

కవర్ స్టోరీ



# 70 HOURS

కానీ తను మాత్రం, ఇంజినీరింగ్ వైపు అడుగులు వేశాడు. అప్పుడప్పుడే కనిపిస్తున్న కంప్యూటర్‌తో దోస్తీ కట్టాడు. రకరకాల ఉద్యోగ ప్రయత్నాల తర్వాత భార్య ఇచ్చిన పదివేల రూపాయలతో ఓ కంపెనీ పెట్టాడు. ఇప్పుడు ఆ సంస్థ దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థగా ఎదిగింది. పద్మశ్రీ, పద్మవిభూషణ్ లాంటి బిరుదులు... ఏకంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధానమంత్రే తన అల్లుడు అనే హోదా... సాఫ్ట్‌వేర్ చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన వ్యాపారస్తులలో ఒకరిగా గుర్తింపు అన్నీ తనకు ఉన్నాయి. ఈపాటికే అర్థమై ఉంటుంది. ఇదంతా ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కథ అని. ఇప్పుడిక ఉపకథ. భార్య సుధామూర్తిలా తరచూ వేదికల మీద కనిపించని నారాయణమూర్తి, ఆమధ్య ఓ పాడ్‌కాస్టులో మాట్లాడుతూ వారానికి కనీసం 70 గంటలు పనిచేయడం ఇప్పటి యువత బాధ్యత అన్నారు. ఆ మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ఇంతకీ ఎన్ని గంటల పనిగంటలు సబబు???

... కె.ఎల్. సూర్య